క్లుప్తంగా

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

పెద్దాపురం: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాలయ చిన రాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మల బాబు అన్నారు. వడ్లమూరు గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. మినీ గోకులం షెడ్లు, ఆర్వో ప్లాంటు, జిల్లా పరిషత్ స్కూల్, ఆర్‌బీకే తదితర అభివృద్ధి కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, సర్పంచ్ దేవళ్ల దుర్గా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి	
గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమీనాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

కొత్తపల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు

కొత్తపల్లి:	
అమీనాబాద్-1	7386077149
అమీనాబాద్-2	7780567256
గోర్స	9849656965
ఇసుకపల్లి	9849731604
కొమరగిరి-1	9704528158
కొమరగిరి-2	9502081478
కొండెవరం-1,2	9292353211
అమరవల్లి	9603221139
కొత్తపల్లి	99517307454
కుతుకుడుమిల్లి	7382541185
మూలపేట	8520884631
నాగులపల్లి-1,2	9573988008
పొన్నాడ-1	9182201374
పొన్నాడ-2	8179709758
రమణక్కపేట	9603219368
శ్రీరాంపురం	9603219368
ఉప్పాడ-1	9959218940
ఉప్పాడ-2, 3	7901016867
ఉప్పాడ-4	9866866439
వాకతిప్ప	9533535365
యండలల్లి-1	9398426606
యండపల్లి-2	9573252965

నిబంధనలు అవుట్

- అక్రమ లేఅవుట్లను గుర్తించినా కానరాని చర్యలు
- పంచాయతీ, కౌడా మధ్య సమన్వయ లోపం
- అనుమతి లేకుండా పంట కాలువలో తూరలు
- మామూళ్ల మత్తులో అధికారులు



అనధికార లే అవుట్‌గా గుర్తించిన భూమి

సామర్లకోట: గ్రామాల్లో అక్రమ లేఅవుట్లు వెలుస్తున్నాయి. అక్రమ లేఅవుట్లుగా గుర్తించిన అధికారులు వారిపై ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడంతో ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. అధికారులు మామూళ్ల మత్తులో ఉండడం వల్లనే ఆరోపిస్తున్నారు. పనసపాడులో అనేక అక్రమ లేఅవుట్లు ఉండగా అది కాస్త ఉండూరు పంచాయతీ వరకూ వ్యాపించింది. ఇటువంటి అక్రమ లేఅవుట్‌లో స్థలాలు కొనుగోలు చేసిన వారికి పంచాయతీ ప్లాన్ ఇవ్వకపోవడంతో కొనుగోలుదారులు నష్టపోతున్నారు. గుర్తించిన అక్రమ లేఅవుట్లకు ఎందుకు నోటీసు బోర్డులు ఏర్పాటు చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పంట భూమిని లేఅవుట్‌గా చేసే సమయంలో రెవెన్యూ నుంచి ల్యాండ్ కన్వర్షన్‌కు అనుమతి పొందాలి. కౌడా నిబంధనల ప్రకారం లేఅవుట్ చేయడంతో పాటు 30 అడుగుల రోడ్లను ఏర్పాటు చేయాలి. ఆయా పంచాయతీ పరిధిలో లేఅవుట్ చేసిన సమయంలో పంచాయతీకి 10 శాతం రిజర్వు స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వవలసి ఉంది.



నిబంధనలకు విరుద్ధంగా రోడ్లు

అయితే ఇటువంటి ప్రక్రియలేమీ జరగకుండా ఉండూరు గ్రామంలో అక్రమ లేఅవుట్‌ను గుర్తించినా అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్టు వ్యవహరిస్తున్నారు. అధికారులకు ముడుపులు అందడం వల్లే చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కౌడా శాఖ అధికారులు, పంచాయతీ అధికారుల సమన్వయ లోపం కారణంగా చర్యలు శూన్యమనే విమర్శలు ఉన్నాయి. ఉండూరు శివారు నుంచి పి.వేమవరం వెళ్లె రోడ్డులోని కూడలి ప్రదేశంలో అనధికారికంగా లేఅవుట్ ఏర్పాటు చేసిన పంచాయతీ అధికారులు గానీ, కౌడా అధికారులు గానీ పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే అనధికార లేఅవుట్‌లో నాలుగు ప్లాట్లను విక్రయించారని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. కౌడా నిబంధనల ప్రకారం 30 అడుగుల రోడ్లు ఏర్పాటు చేయవలసి ఉండగా 20 అడుగుల రోడ్లు మాత్రమే ఏర్పాటు చేశారని స్థానికులు చెప్పుతున్నారు.

ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం

ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు అక్రమ లేవుట్‌పై పంచాయతీ అధికారులకు, డీపీఓకు, కౌడా అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎటువంటి చర్యలు లేవనే ఆరోపణలు ఉన్నాయి. పంచాయతీ అధికారులు అనధికార లేఅవుట్‌లో మొక్కుబడిగా ఫ్లెక్స్‌లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకొన్నారనే విమర్శలు ఉన్నాయి. ఇనుప కమ్మెలతో బోర్డు ఏర్పాటు చేయడంతోపాటు అనధికార లేఅవుట్‌లో రాళ్లు ఎందుకు తీయడం లేదనే ప్రశ్నలు ఉన్నాయి.

అక్రమ లేఅవుట్లపై చర్యలు

ఈ విషయంపై కౌడా శాఖ అధికారి జి. శివరామకృష్ణను వివరణ కోరగా అనధికార లేఅవుట్ విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే లేఅవుట్‌లో రాళ్లు తీసి వేసి, గోడను కూల్చి వేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలిచ్చామని చెప్పారు. అనధికార లేఅవుట్‌పై పంచాయతీ అధికారులే చర్యలు తీసుకోవాలని చెప్పుతున్నారు. కాగ పంచాయతీ అధికారులు లేఅవుట్‌లపై తమకు ఎటువంటి అధికారం లేదని చెబుతున్నారు. ఇక ఇరిగేషన్ అధికారుల తీరు కూడా అదే విధంగా ఉంది. పంట కాలువలో అనుమతి లేకుండా తూరలు వేసినా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. పంట కాలువ గట్టు ఆక్రమణ జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి.



అనధికార లేఅవుట్‌గా ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన పంచాయతీ అధికారులు(పాత చిత్రం)

లే అవుట్లలో రాళ్ల తొలగింపు



లే అవుట్లపై కౌడా అధికారులకు అధికారం ఉండడం వల్ల వారు దగ్గర ఉంటే తమ సిబ్బంది సహాయంతో లేఅవుట్‌లో వేసిన రాళ్లను తొలగిస్తాం. ఇప్పటికే అనధికార లేఅవుట్‌లో స్థలాలు కొనుగోలు చేయవద్దని, స్థలాలు కొంటే పంచాయతీ నుంచి ప్లాన్లు ఇచ్చే అవకాశం లేదని హెచ్చరికతో ఫ్లెక్స్ ఏర్పాటు చేశాం. అయితే ఆ ఫ్లెక్స్‌ను తొలగించారు. ఇనుప బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. లేఅవుట్ జరిగిన సమయంలో 10 శాతం రిజర్వు స్థలం పంచాయతీకి ఇవ్వాలి. ఆ స్థలంలో గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

– బుల్లియ్యకాపు, పంచాయతీ కార్యదర్శి, ఉండూరు

అనధికార లే అవుట్‌గా గుర్తించాం



ఉండూరు పంచాయతీ పరిధిలో ఉన్న లే అవుట్‌ను అనధికార లేఅవుట్‌గా గుర్తించాం. ల్యాండ్ కన్వర్షన్ అనుమతి పొందారు. గ్రామ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు లే అవుట్‌ను పరిశీలించాం. 20 అడుగుల రోడ్లు మాత్రమే ఉన్నాయి. పంట కాలువలో తూరలు ఏర్పాటు చేయడంపై ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. తూరలు వేయడానికి అనుమతి ఇవ్వలేదన్నారు. పంట కాలువపై కల్వర్టుతో శ్లాబ్ వేయడానికి ముందుకు వస్తేనే అనుమతి ఇస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

– కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి, తహసీల్దార్, సామర్లకోట

సాంఘిక బహిష్కరణ సరికాదు

పిఠాపురం: మల్లం గ్రామంలో దళితులపై గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులు సాంఘిక బహిష్కరణ చేయడం సరికాదని అటువంటి వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.సురేష్ కుమార్, కె.సింహాచలం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దళితుల ఐక్యతను చూసి ఓర్వలేక అగ్రకుల, భూస్వామ్య మనస్తత్వంతో గ్రామంలో పెత్తందారులు దళితులపై ఇటువంటి వివక్షతను చూపుతున్నారన్నారు. అగ్రవర్ణాల నుంచి, గ్రామంలో పెత్తందారుల నుంచి దళితులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఎస్సీ కాలనీలో పర్యటించాలని వారు డిమాండ్ చేశారు. దళితులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన అగ్రకుల పెత్తందారులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. కుల వివక్ష పాటించడం, సాంఘిక బహిష్కరణకు గురి చేయడం తీవ్రమైన నేరాలుగా పరిగణించాలన్నారు. గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.

20 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు



నిందితుడిని చూపుతున్న పోలీసులు

రౌతులపూడి: మండలంలోని పారుపాకలో సారా తయారు చేస్తున్న సారా బట్టీలపై రౌతులపూడి ఎస్ఐ బి.వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో అదే గ్రామానికి చెందిన పల్లా లక్ష్మణ్‌ను 20 లీటర్ల సారాతో పట్టుబడ్డాడని ఎస్ఐ తెలిపారు. నిందితుడి నుంచి సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిని తుని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

నూకాలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు





పూజలందుకుంటున్న కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారు. ఆలయంలో వద్ద భక్తుల రద్దీ

పెద్దాపురం: కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి దర్శనానికి మూడో ఆదివారం భక్తులు పోటెత్తారు. కొత్త అమావాస్య మాసాన్ని పురస్కరించుకుని సుమారు 45 రోజుల పాటు నిర్వహించే జాతర మహోత్సవాల్లో భాగంగా ఆలయ ఈఓ ఆర్.సౌజన్య, ఉత్సవ ప్రత్యేకాధికారి వడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలతో తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పెద్దాపురం సీఐ విజయ్‌శంకర్ పర్యవేక్షణలో ఎస్ఐ మౌనిక ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు కల్పించారు. సుమారు వేల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మజ్జిగ, పాలు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సాయిబాబా మాస్టారు సేవలు అభినందనీయం



సాయిబాబా దంపతులను సత్కరించిన మర్రిపూడి గ్రామస్తులు, ఉపాధ్యాయులు

సామర్లకోట: మాసిన సాయిబాబా మాస్టారు సేవలు అభినందనీయమని మర్రిపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం పుట్టా శ్రీనివాసు అన్నారు. సాయిబాబా మర్రిపూడిలో పని చేసి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని వేట్లపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు హెచ్ఎం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ సాంఘిక ఉపాధ్యాయుడిగా మాసిన సాయిబాబా ఏ పాఠశాలలో పని చేసినా ఆ పాఠశాలకు వన్నె తెచ్చేలా పని చేశారని కొనియాడారు. విద్యార్థులను ఆకట్టుకునే విధంగా బోధన చేశారన్నారు. ఆయనను ప్రతీ ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులతో పాటు ఆ గ్రామ నాయకులు రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, పుట్టా సోమన్నచౌదరి, జి.మేడపాడు, వేట్లపాలెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్ని సాయిబాబా దంపతులను సత్కరించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కిర్లంపూడి: మండలంలోని జగపతినగరంలో వేంచేసిన అభయదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. అర్చకులు బాదంపూడి వైద్యనాథం, సూరిబాబుశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి 11 రకాల అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రాలు, పూలమాలలతో సుందరంగా అలంకరించారు. స్థానిక, పరిసర గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదాలను వితరణ చేశారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్

సామర్లకోట: ఈస్టర్ పండగను క్రైస్తవులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఏసుక్రీస్తుకి శిలువ వేసిన మూడు రోజుల తర్వాత ఆదివారం రోజున ప్రాణాలతో తిరిగి వచ్చారని క్రైస్తవుల నమ్మకం. వసంత రుతువులో పౌర్ణమి పూర్తి అయిన తరువాత వచ్చే ఆదివారం రోజున ఈస్టర్ పండగను జరుపుకొంటారు. స్థానిక బ్రౌన్‌పేటలో ఉన్న కల్వరీ సెమిస్టరీ కమిటీ, బాప్టిస్టు పీల్డు కౌన్సిల్ అధ్యక్షుడు సల్లూరి కల్యాణ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ మేరకు క్రైస్తవులు తెల్లవారు జామునే మరణించిన వారి కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి కొవ్వొత్తులు వెలిగించి, ప్రార్థనలు చేశారు. మండల పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఉబా జాన్ మెజెస్, మున్సిపల్ మైనార్టీ కోఆప్షన్ సభ్యుడు సల్లూరి కల్యాణ్‌లు డాక్టరు టీ బ్లెసింగ్, కె.జయబాబు, వై కరుణాకర్, పి.తిమోతి, పి.డేవిడ్‌రాజు, పి.విజయబాబు, వై.రాముమోజెస్, ఎస్.బెంజిమిన్, ఎస్.శైలాష్ పాల్గొన్ని ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని చర్చిల్లో ప్రార్థనలు జరిగాయి.

పెద్దాపురంలో...

పెద్దాపురం: పట్టణ, రూరల్ ప్రాంతాల్లో ఈస్టర్ పండగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్ని చర్చిల్లో ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. మండలంలోని దివిలి, తిరుపతి, చదలాడ, కాండ్రకోట, పిఠాపురం మండలం విరవ క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరాల్లో ఈస్టర్ దుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ దైవజనులు నంగిన సత్యానందం, సీజీఎం వ్యవస్థాపకులు నంగిన శామ్యూల్ సుదీప్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో దైవజనులు అభిషేక్, దైవజనురాలు నంగిన శాంతకుమారి, నంగిన ప్రేమలత, విశాల పాల్గొనగ శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాల నిర్వాహకులు రాయవరపు వీరబాబు, సత్యతో పాటు అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దానియేలు, రౌతు సూరిబాబు, వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం పట్టణంలో ర్యాలీ

పిఠాపురం: ఈస్టర్ పర్వదినాన్ని ఆదివారం పిఠాపురంలో ఘనంగా జరుపుకొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో అన్ని చర్చల్లో ప్రత్యేక ప్రార్థన చేశారు. పిఠాపురం ఆంధ్ర బాపిస్టు సెంటినరీ చర్చ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఉప్పాడ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శించి స్థానిక బంగారమ్మ రావి చెట్టు సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. మరణాన్ని జయించిన మహారాజు యేసు క్రీస్తుకు జై, పునరుత్థానుడైన యేసుకు జై, సృష్టికర్త అయిన యేసుకు జై అంటూ నినాదాలు చేశారు. అందరికీ పునరుద్ధాన పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘ కాపరులు మాట్లాడుతూ క్రైస్తవ ప్రార్థన ఆశీర్వాదాలు పిఠాపురంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల కాపరులు, సంఘ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.



ఈస్టర్ ఆరాధనలో ప్రసంగిస్తున్న నంగిన సత్యానందం



సామర్లకోటలో సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



పిఠాపురంలో మానవహారం నిర్వహిస్తున్న క్రైస్తవులు

వెంకన్న కల్యాణోత్సవాలకు రాట ముహూర్తం

కిర్లంపూడి: చిల్లంగిలో వేంచేసిన భూసమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలకు ఆదివారం శ్రీకారం చుట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు స్వామివారి కల్యాణోత్సవాలకు పందిరి రాట వేశారు. మహిళలు పసుపు దంచారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వామివారి కల్యాణ మహోత్సవాల సందర్భంగా వచ్చే నెల 7 నుంచి 13వ తేదీ వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఊరేగింపు మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కూల్ కూల్‌గా..

- పెరుగుతున్న శీతల పానీయాల దుకాణాలు
- సీజనల్ వ్యాపారంతో ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి
- పల్లెల నుంచి పట్టణాలకు వలసలు



ఎస్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని చెరకు రసం తాగుతున్న ప్రజలు

బోట్‌క్లబ్: ఎండ మండిపోతోంది. బయటకు వెళితే గొంతు ఎండిపోతుంది. దీంతో దాహం తీర్చుకొనేందుకు ప్రజలు కూల్ కూల్‌గా ఉండే పానీయాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఈ శీతల పానీయాలకు గిరాకీ పెరుగుతోంది. గత వారం రోజులుగా ఎండలు విపరీతంగా ఉండడంతో దీనికి అనుగుణంగానే నగరంలో స్థానిక సర్పవరం జంక్షన్, బోట్‌క్లబ్ పార్కు, నాగమల్లితోట జంక్షన్, జేఎన్‌టీయూకే, భానుగుడి, బాలాజీచెరువు, జగన్నాథపురం, జేడీ్ప సెంటర్ ఇలా ఎక్కడ పడితే అక్కడ శీతల పానీయాలు దుకాణాలు కనిసిస్తున్నాయి. పలు సెంటర్లలో ఐస్‌క్రీం, తాటి ముంజులు, కొబ్బరి బొండాలు, బొప్పాయి, చెరకు రసం, పుచ్చకాయలు దుకాణాలు వెలిశాయి. మార్కెట్‌లో దొరికే వివిధ రకాల రుచులతో కూడి ఫ్లేవర్లతో ఫ్రూట్ సలాడ్‌లను కూడా తయారు చేస్తున్నారు. ఆరెంజ్, నిమ్మ, మిక్స్‌డ్ ఫ్రూట్ తదితర సలాడ్‌లు గ్లాసును రూ.20 వరకూ విక్రయిస్తున్నారు. చెరుకురసం నిమ్మసోడా బండ్లు ఎక్కడ చూసిన కనిస్తున్నాయి. నిమ్మకాయ మసాలా సోడా, నిమ్మకాయ సోడా, అల్లంతో చెరుకు రసం, నిమ్మకాయ చెరుకు రసం ఇలా రకరకాలుగా శీతల పానీయాలు విక్రయిస్తున్నారు. ఇవి గ్లాసు రూ.20, రూ.30 వరకూ అమ్ముతున్నారు. స్థానిక కుళాయిచెరువు ఎదురుగా ఉన్న పలు ఐస్‌క్రీం పార్లర్లు కిటకిటలాడతున్నాయి. రకరకాల ఫ్లేవర్లతో ఐస్‌క్రీం విక్రయిస్తున్నారు. ఒక్కో ఐస్‌క్రీం రూ.20 నుంచి రూ.80 వరకూ ఉంది.

ఎంతో మందికి ఉపాధి

వేసవిలో శీతల పానీయాల దుకాణాలు ఏర్పాటు చేసి వందలాది మంది జీవనోపాధి పొందుతున్నారు. సాధారణంగా ఎక్కువ మంది కూలి పనులు, ఆటోలు నడపడం, కూరగాయలు అమ్మడం వంటి పనులు చేసేవారు. వేసవి వచ్చేసరికి శీతల పానీయాలు దుకాణాలు నడుపుతున్నారు. కేవలం రూ.పది వేలు పెట్టుబడితో జీవనోపాధి పొందుతున్నారు.

80కి పెరిగిన కొబ్బరి బొండం దుకాణాలు

వేసవిలో శీతల పానీయాలు కంటే కొబ్బరి బొండం తాగడం ఎంతో మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. దీంతో కొబ్బరి బొండాల దుకాణాలు నగరంలో రోజురోజుకీ పెరుగుతున్నాయి. ప్రస్తుతం 80కిపైగా ఉన్నాయి. ఒక్కో బొండం రూ.25 ఉండేది. ప్రస్తుతం రూ.35కి చేరాయి.



రాజేశ్వరీనగర్‌లో పుచ్చకాయలు తింటున్న ప్రజలు

ఏడేళ్లుగా ఈ పనే చేస్తున్నా..



మాది పిఠాపురం గత ఏడు సంవత్సరాలుగా వేసవిలో చెరుకు రసం విక్రయిస్తున్నారు. గత పది రోజులుగా ఎండలు విపరీతంగా ఉండడంతో వ్యాపారం ఊపందుకుంది. అన్ని ఖర్చులు పోను రూ. రూ.700 నుంచి రూ.900 వరకూ మిగులుతుంది.

– గుర్తుర్తి రమణ, చెరుకురసం విక్రయదారుడు

మంచి గిరాకీ ఉంది



ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రతి ఫ్రూట్ జ్యూస్‌కు గిరాకీ ఉంది. నాతోపాటు ఒక పనివాడు ఇక్కడ పని చేస్తున్నాడు. ప్రతి రోజు పెట్టుబడి పోను 500కి పైగా లాభం వస్తుంది. ఎండా కాలం పోయిందంటే జ్యూస్ సెంటర్ మూసివేస్తాను.

– కోటపురెడ్డి రాజు, ఫ్రూట్ జ్యూస్ విక్రయదారుడు

'ఏకలవ్య' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన కిత్తమూరిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

ప్రత్తిపాడు రూరల్: ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (గురుకులం) ఫలితాల్లో మండలంలోని కిత్తమూరిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన నలగురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఎంఈఓ వి.రాజబాబు తెలిపారు. గ్రామానికి చెందిన భూముల రాజేశ్వరి 38వ ర్యాంకు, మాడెం దుర్గాభవాని 208వ ర్యాంకు, లోత అభిరామ్ 233వ ర్యాంకు సాధించారు. మాడెం విజయదుర్గ సంధ్యారాణి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు నవోదయకు ఎంపికైనట్లు తెలిపారు. మెట్టచింత గిరిజన పాఠశాల విద్యార్థి మూర్ల మహివర్మ ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్‌కు ఎంపికయ్యారన్నారు. వీరికి రాజవొమ్మంగి, అడ్డతీగల ఏకలవ్య రెసిడెన్సీయల్‌లో సీట్లు లభించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ వి.రాజబాబు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కోడి శ్రీనివాస్, సీఆర్పీ బాషా, వల్లభాటి వెంకటరాజు, దేవి అభినందించారు.